## నేడు బోరంచకు మంత్రి హరీష్‌రావు రాక

### బసవేశ్వర లిఫ్ట్ ప్రారంభోత్సవానికి శ్రీకారం



బోరంచలో మంత్రి పర్యటనకై పనులను జరుపుతున్న దృశ్యం

**మనూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** బోరంగలో 1774 కోట్ల రూపాయలతో చేపట్టే బసవేశ్వర ఎత్తి పోతల పథకం పనులను ప్రారంభోత్సవం చేసేందుకు మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11.30 గంటలకు 1.65 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే పథకంను మంత్రి ప్రారంభోత్సవం చేయనున్నారన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మంత్రి హరీష్‌రావు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని అకాంక్షించారు. అ పరమేశ్వరుని అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నారు. స్వామి అశీస్సులతో సిఎం కెసిఅర్ నేతృత్వంలో సంక్షేమ ఫలాలు ప్రజలకు సమృద్ధిగా అందుతున్నాయన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రభుత్వం సఫలీకృతం అవుతుందన్నారు. సంక్షేమ ఫలాలు దేశంలో అమలు పరిచేలా సిఎం కెసిఆర్ తీసుకున్న దేశ గుణాత్మక మార్పులని పరమశివుని దయతో బిఅర్ఎస్ పార్టీ దేశ నలుమూలల ప్రజల అశీస్సులు పొందాలని అకాంక్షించారు. పరమేశ్వరుని దయతో జిల్లా రైతాంగానికి కాళేశ్వరం జలాలతో సాగునీరు ఇచ్చి రైతుల కళ్లల్లో అనందం చూసే గొప్ప సంతృప్తినిచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి వారి ఉపవాస దీక్షలో ప్రజలందరూ భక్తితో స్వామిని కొలిచి మీ కోర్కెలు నెరవేరాలని ప్రజలందరూ సుఖ:సంతోషాలతో ఉండాలని అకాంక్షించారు.



విద్యార్థుల ప్రతిభను పరిశీలిస్తున్న డిఈఓ

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తాం

### జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్‌కుమార్

**పాపన్నపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే 10 పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించి కృషి చేస్తున్నామని జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేట, యూసూఫ్‌పేట గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా పాఠశాలల రికార్డులను పరిశీలించి 10వ తరగతిలోకి వెళ్లి విద్యార్థుల నైపుణ్యాన్ని, ప్రతిభను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేఖరులతో డిఈఓ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 10,500 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాసేందుకు సన్నద్ధం అవుతున్నారన్నారు. గత విద్యా సంవత్సరంలో మెదక్ జిల్లా రాష్ట్రంలో 11వ స్థానాన్ని సాధించిందని, ఈ సంవత్సరం 5వ స్థానంలోకి ఎగబాకుతామన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రికార్డులను విధిగా నిర్వహించాలన్నారు. సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు స్నాక్స్‌లు అందచేస్తున్నట్లు డిఈఓ వివరించారు. పాపన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానందుడు

### ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి



స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మర్కుక్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):** స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. మర్కుక్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఎమ్మెల్సీ యాదవరెడ్డి ఆవిష్కరించారు. అలాగే పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 200 మంది విద్యార్థులకు దుస్తులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత ప్రజలు ఎన్నో గోసలను అనుభవించారని, నేడు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు విద్యకు పెద్దపీట వేశారని తెలిపారు. మర్కుక్ కరుణాకర్‌రెడ్డి తన సొంత ఖర్చుతో విద్యార్థులకు దుస్తుల పంపిణీతో పాటు యువతకు స్ఫూర్తి అయిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న తల్లిదండ్రులు లేని విద్యార్థిని స్పందన జన్మదినం సందర్భంగా స్థానిక ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి రూ.10వేల నగదును అందజేశారు. గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ భాస్కర్, బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్, గజ్వేల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు, గజ్వేల్ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, నాచారం చైర్మన్ హరిపంతులు, రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, వంటిమామిడి మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసానికి బ్రేక్

### హై కోర్టు నుండి స్టే తెచ్చిన మురళీయాదవ్

**నర్సాపూర్, ఫిబ్రవరి 17.ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ పై టిఆర్ఎస్ కౌన్సిలర్ లు 8 మంది పెట్టిన అవిశ్వాసానికి హేకోర్టు నుండి స్టే రాగా బ్రేక్ పడింది. నర్సాపూర్ మున్సిఫల్ పరిధిలో 15 వార్డులుండగా అందులో మెజార్టీ వార్డు కౌన్సిలర్ల టిఆర్ఎస్ పార్టీ వారుండటంతో మురళీయాదవ్‌ను టిఆర్ఎస్ తరపున మెజార్టీ కౌన్సిలరలతో మున్సిఫల్ చైర్మన్‌గా ఎన్నుకోవడం జరిగింది. కాగా గత కొద్ది రోజుల క్రితం టిఆర్ఎస్ పార్టీలో తనకు తగిన ప్రాదాన్యత ఇవ్వడం లేదని ఏకంగా సిఎం కెసిఆర్ పై, మంత్రి మారీష్‌రావు ల పై విమర్శలు చేశారు. ఈ నేపద్యంలోమురళీయాదవ్ ను టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసిన విషయం పాఠకులకు తెల్సిందే. దీంతో మురళీయాదవ్ బిజెపి పార్టీలో చేరారు. అయితే టిఆర్ఎస్ పార్టీ నుండి మున్సిఫలన చైర్మన్ అయినా మురళీయాదవ్ బిజెపి పార్టీలో చేరినందున ఆ పదవిలో కొనసాగవద్దంటు మంత్రి హారీష్ రావు, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డిలు స్కెచ్ వేశారంటు ప్రచారం జరిగింది, ఈనేపథ్యంలోనే గత ఐదు రోజుల క్రితం టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మురళీయాదవ్ పై అవిశ్వాస తీర్మాణం పెట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు అవిశ్వాస తీర్మాణ కాపిని అందజేసిన విషయం తెలిసిందే అయితే అవిశ్వాస తీర్మాణాన్ని చాలెంజ్ గా తీసుకున్న చైర్మన్ మురళీయాదవ్ హైకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు పిటిషన్‌ను పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ చైర్మన్ గా కొనసాగుతారని అవిశ్వాసం చెల్లదని హైకోర్టు శుక్రవారం స్టే కాపిని జారీ చేసింది. ఈమేరకు మురళీయాదవ్ పై అవిశ్వాస తీర్మాణం చెల్లదని హైకోర్టు స్టే జారీ చేయడం తో మురళీయాదవ్ వర్గీయులు ఆయన అభిమానులు ఆనందంతో సంబరాలను జరుపుకున్నారు.

# నేటి నుంచి ఏడుపాయల వనదుర్గ భవాని జాతర

**వణారాణ్యం కానుంది జనారణ్యం**

**అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించనున్న మంత్రి**

**లక్షల్లో తరలిరానున్న భక్త జనులు**



విద్యుత్ దీపాల అలంకరణలో ఆలయం దృశ్యం

**పాపన్నపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్దిగాంచిన మెదక్ జిల్లాలోని పాపన్నపేట మండలంలోని నాగసాన్‌పల్లి దండకారణ్యంలో స్వయంభూవుగా వెలిసి నిత్య పూజలందుకుంటున్న వనదుర్గా దేవి ఆలయ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేటి నుంచి మూడు రోజుల పాటు జాతర మహోత్సవాలు వైభ వంగా జరుగనున్నాయి. ఈ జాతరకు మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మద న్‌రెడ్డిలతో కలిసి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించి జాతర మహోత్సవాలను ప్రారం భించనున్నారని ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌లు వెల్లడించారు.

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు రోజుల పాటు జరుగనున్న జాన పదుల జాతర ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. నేటి నుంచి ఈ నెల 20వ తారీఖు వరకు జరిగే మహా జాతరకు సుమారు 12 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోనున్నట్లు అధికారులు అం చనా వేశారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.

### ఆలయ ప్రాంగణం అద్భుతం

ఆలయాన్ని వివిధ రకాల రంగులతో అలంకరించి వివిధ రకాల పూలతో అందంగా భక్తులకు ఆహ్వానించే విధంగా స్వాగత తోరణాలను ఏర్పాటు చేసి ఆలయ ప్రాంగణంలో క్యూలైన్‌లతో వేచి ఉండే భక్తులకు ఇబ్బందుల కల్గకుండా శామియానాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆలయ చుట్టూర విద్యుత్ దీపాలను అలంకరించడమే కాకుండా లేజర్ దీపాలతో ఆలయ పరిసరాలు సప్త వర్ణాలు తలపించేలా విద్యుత్ దీపాలను అమర్చారు. ఆలయ మందు ఉన్న మంజీరపాయల్లో మండపాన్ని ఏర్పాటు చేసి శివలింగ ప్రతిమను ఏర్పాటు చేసి కైలాసంలో పరమశివుడి ప్రతిమను ఏర్పాటు చేసి ఆద్యాత్మికత సంతరించుకునేలా అతి సుందరంగా అలంకరించారు.

### గట్టి పోలీసు బందోబస్తు

ఏడుపాయల జాతరకు విచ్చేసే భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా 700 మంది పోలీసు సిబ్బందితో పాటు 4డిఎస్ పిలు, 21 సిఐలు, 56 ఎస్ఐలు, 99 ఎఎస్ఐ, 260 పోలీసులతో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామని డిఎస్‌పి సుదులు పేర్కొన్నారు. దీంతో పాటు ప్రత్యేక బలగాలను నియమించినట్లు డిఎస్‌పి వివరించారు. జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు తరలిరానున్న తరుణంలో 50 సిసి కెమెరాల ద్వార పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆలయం వెలుపల జరిగే అమ్మవారి పూజలు భక్తులు తిలకించేందుకు జాతరకు కూడళ్లలో భారీ తెరలను ఏర్పాటు చేశారు.

### అందుబాటులోకి కళ్యాణ కట్ట

ఏడుపాయల వనదుర్గా భవాని క్షేత్రంలో కళ్యాణ కట్ట నిర్మాణం కోసం ముందుకు వచ్చిన దాత నిర్మాణం పనులు చేపట్టి ఏండ్లు గడుస్తూ చివరికి ఈ యేడు నిర్మాణం పనులు పూర్తి చేసుకుని భక్తులకు అందుబాటులోకి రానుంది. ఈ కళ్యాణ కట్ట మహాశివరాత్రి పర్వదినాన మంత్రి తన్నీరు హరీష్‌రావు పాలక మండలి చైర్మన్ బాలాగౌడ్ పేర్కొన్నారు. దీంతో భక్తులు అమ్మవారికి మొక్కుబడి రూపంలో చెల్లించనున్న తలవంట్రుకలు సమర్పించడానికి కళ్యాణ కట్ట ఎంతగానో ఉపయోగపడనుంది.



మంజీరా పాయలో ఏర్పాటు చేసిన కైలాసంలో శివుడి ప్రతిమ దృశ్యం

### అన్ని ఏర్పాట్లు పూర్తి

ఏడుపాయల మహాజాతరను వైభవంగా నిర్వహంచేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ బాలాగౌడ్, ఇఓ సారా శ్రీనివాస్‌లు వెల్లడించారు. మహాశివరాత్రి పర్వదినం నుంచి మూడు రోజుల పాటు జరిగే జాతరకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం సకల సౌకర్యాలు కల్పించినట్లు వారు పేర్కొన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏవైనా అత్యావసర ఏర్పాట్లు చేయాల్సి వస్తే వెంటనే అందించడానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఇఓ కార్యాలయంలో సంప్రదించాలని వారు సూచించారు.

# జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం :కలెక్టర్

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి17 ప్రభాతవార్త :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు రోజుల పాటు ఏడుపాయల జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించుటకు వివిధ శాఖల సమన్వయంతో ముమ్మరంగా ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించే ఈ జాతరకు మంత్రి శనివారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని ఆయన తెలిపారు. జాతరకు చుట్టు ప్రక్కల జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుండి సుమారు 10 లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేశామని, అందుకనుగుణంగా ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించేందుకు సింగూరు నుండి 0.450 టీఎంసీల నీటిని విడుదల చేయగా ఘనపూర్ ఆనకట్టకు చేరి అలుగు పారుతుందన్నారు. త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా, వాటర్ ట్యాంక్‌ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నామన్నారు. బ్రిడ్జిలు, నదీ పరివాహక ప్రాంతాల్లో 150 మంది గజ ఈతగాళ్లను, 22 తెప్పలు, ఒక బోటును ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరలో ప్రధాన సమస్య అయిన పారిశుద్ధ్యం నిర్వహణ కోసం జాతరను 5 సెక్టార్లుగా విభజించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోతంశెట్టిపల్లి నుండి నాగ్సాన్‌పల్లి రోడ్డు వరకు, ఏడుపాయల్లో ఎగుడు దిగుడు రోడ్లను చదును చేసి దుమ్ము, ధూళీ లేవకుండా నీటిని పిచికారీ చేస్తున్నామని అన్నారు. 4 ప్రాంతాలలో పార్కింగ్ ఏర్పాటు చేశామని, భక్తులకు ప్రథమ చికిత్స అందించేందుకు 12 మంది వైద్యులు, 38 పారా మెడికల్ సిబ్బందితో 6 వైద్య శిబిరాలు, మూడు 108 అంబులెన్స్‌లు, ఒక 102 అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచుతున్నామని కలెక్టర్ తెలిపారు. జాతరలో ఎంఆర్‌పీ ధరకే వస్తువులు విక్రయించేలా రెవెన్యూ, పోలీస్, అటవీ, పంచాయితీరాజ్ శాఖల ఆధ్వర్యంలో మూడు విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేశామన్నారు.

ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పర్యవేక్షణ తదితర పటిష్ట పోలీసు బందోబస్తుకు 860 మంది పోలీసుల సేవలు వినియోగిస్తున్నామని అన్నారు. అగ్నిమాపక శాఖ, అటవీ శాఖ, ఆబ్కారీ, పశు సంవర్ధక తదితర శాఖల ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తుల కాలక్షేపానికి మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జీతరకు ప్రభుత్వం 2 కోట్ల నిధులు మంజూరు చేసిందని, ఈ సారి సుమారు 70 లక్షల రూపాయల శాశ్వత పనులు చేపట్టుటకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.



రింగ్ రోడ్డు వద్ద సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

## తెలంగాణ రాష్ట్రం దేశంలోనే హరిత విప్లవాన్ని సృష్టించింది

### అడవుల పునరుద్దరణే సిఎం కెసిఆర్ లక్ష్యం

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

**గజ్వేల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):** భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం హరిత విప్లవాన్ని సృష్టించిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా నూతనంగా ఏర్పాటైన రింగ్‌రోడ్డు చుట్టూ మొక్కలునాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ దశ దిశ మార్చిన నాయకులు సిఎం కెసిఆర్ అన్నారు. సిఎం కెసిఆర్ 69వ పుట్టినరోజు పురస్కరించుకొని వారికి ఇష్టమైన మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. రూ.300 కోట్లతో 22 కిలోమీటర్లు నిర్మించిన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రింగ్‌రోడ్డు కలయా నిజమా అనే రీతిలో అద్భుతంగా నిర్మాణం జరిగిందని, 10, 15 రోజుల్లో రింగ్‌రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ప్రారంభించుకొని ప్రజలకు ఉపయోగంలోకి తీసుకువస్తామన్నారు. రింగ్‌రోడ్డు ఇరువైపులా, మధ్యలో 22 కిలోమీటర్ల హెచ్‌ఎండిఏ మరియు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సహకారంతో మొక్కలు నాటుతున్న ఆర్‌అండ్‌బి శాఖ అధికారులను, జిల్లా అధికార యంత్రాంగాన్ని అభినందించారు. అక్కడి నుండి మున్సిపాలిటీ పరిధిలోని స్పోర్ట్స్ హబ్ మైదానంకు చేరుకొని క్రీడా పోటీలను మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. కబడ్డీ క్రీడాకారులతో కరచాలనం చేస్తూ వారిలో స్ఫూర్తి నింపారు. అనంతరం ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సహకారంతో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దివ్యాంగుల వాహనాలను ప్రారంభించి వికలాంగులకు అందించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా లక్ష రూపాయల విలువైన స్కూటీలను దివ్యాంగులకు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ స్కూటీతో దివ్యాంగుల జీవన విధానమే మారిపోతుందని, దివ్యాంగుల విషయంలో భారతదేశంలోనే మన రాష్ట్రంలో రూ.3వేల పెన్షన్ ఇచ్చే నాయకులు సిఎం కెసిఆర్ అన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఇంత పెన్షన్ లేదని, దివ్యాంగులను ముఖ్యమంత్రి కెసిఆర్ కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారన్నారు. గజ్వేల్ పట్టణంలో రాబోయే రోజుల్లో అద్భుతమైన క్రీడా ప్రాంగణాన్ని నిర్మించుకుందామని, అభివృద్ధిలో గజ్వేల్ దూసుకుపోతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడల్లో గుర్తింపు పొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు.

### సైకత శిల్పంతో సిఎం కెసిఆర్

గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమీకృత మార్కెట్‌లో సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఆయన సైకత శిల్పాన్ని ఏర్పాటుచేసి శుభాకాంక్షలు తెలిపారు. సముద్ర తీరాల్లో కాకుండా రాష్ట్రంలోనే మొదటి సారిగా గజ్వేల్ ఇంట్రిగ్రేటెడ్ మార్కెట్‌లో కెసిఆర్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేసినట్లు మాదాసు శ్రీనివాస్ తెలిపారు. కెసిఆర్ నిర్మించిన ప్రాజెక్టుల నుండి పారుతున్న నీరుతో పండిన పంటతో సంతోషంగా ఉన్న రైతులు కెసిఆర్‌కు కృతజ్ఞతతో కూడిన శుభాకాంక్షలు తెలుపుతున్న సైకత శిల్పాన్ని ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతా ప్‌రెడ్డిలు కలిసి ఆవిష్కరించారు. అనంతరం సిఎం కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజారాధాకృష్ణశర్మ, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డితో పాటు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### నేటి నుంచి కేతకిలో

# మహాశివరాత్రి బ్రహ్మోత్సావాలు

**భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి**

**-ఆలయ ఇఓ శశిధర్, చైర్మన్ వెంకటేశం**



విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్న కేతకి ఆలయం దృశ్యం

**ఝరాసంగం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన సంగారెడ్డి జిల్లా ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయం మహాశిరాత్రి ఉత్సవాలకు ముస్తాబు అయింది. ఈ నెల 17న ప్రారంభం కానున్న ఉత్సవాలు 22వ తేదీ వరకు కొనసాగుతాయి. జాతర ఉత్సవాలకు మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తారు. శివదీక్ష భక్తులు సైతం వేల సంఖ్యలో తరలివచ్చి దీక్షలు విరమించుకుంటారు. శివదీక్ష భక్తుల కోసం ఆలయంలో తగు ఏర్పాట్లు చేశారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయంలో చలువ పందిళ్లు, తాగునీటి సదుపాయం, తాత్కాలిక మరుగుదొడ్లు లాంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం జహీరాబాద్ డిపో నుంచి ఆలయం వరకు బస్సులను నడుపనున్నారు. ప్రయివేటు వాహనాల కోసం ఏర్పాట్లు చేశారు. భక్తుల దైవ దర్శనానికి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఆరోగ్య సేవలు ఏర్పాటు చేశారు. జారతలో పారిశుద్య సమస్యల తలెత్తకుండా పంచాయితీరాజ్ అధికారులను నియమించారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల పంచాయితీ కార్యదర్శులను నియమించారు. జాతర ఉత్సవాల కోసం ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

### కార్యక్రమాల వివరాలు

ఈనెల 17న స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, సాయంత్రం శేషవాహన సేవ, గ్రామ ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. 18న మహాశివరాత్రి గణపతి హోమం, లింగోద్భవ సమయంన మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, 19న హోమాలు, నవగ్రహ శాంతి సాయంత్రం నుంచి వాహన సేవ గ్రామ ఊరేగింపు, రాత్రికి ఆగ్నిగుండం పూజ, 20న సోమవారం సాయంత్రం స్వామి వారికి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం, రాత్రికి స్వామి వారి విమాన రథోత్సవ కార్యక్రమాలు ఉంటాయి. 21న నిత్య పూజలతో పాటు పూర్ణాహుతి, 22న నిత్య పూజలతో పాటు లక్ష బిల్వార్చన కార్యక్రమాలు ఉంటాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు పూర్తి చేశామని ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, ఇఓ శశిదర్‌లు, ధర్మకర్తలు, అర్చకులు తెలిపారు.

## వేడుకలకు పురాతన సిద్దేశ్వరాలయం ముస్తాబు

**హుస్నాబాద్, ఫిబ్రవరి17, ప్రభాతవార్త :** దక్షిణకాశీలా విలసిల్లుతున్న సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో బయల్పడిన శ్రీస్వయంభూరాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు హుస్నాబాద్ పట్టణంలోని పురాత కాకతీయకాలం నాటి శివాయలమైన శ్రీ మరకతలింగేశ్వరస్వామి, అలాగే గుట్టపై వెలసిన కాకతీయకాలం నాటి పురాతన ఆలయమైన సిద్దేశ్వర ఆలయం మహాశివరాత్రి జాగరణ వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. పొట్లపల్లి గ్రామంలోని శ్రీస్వయంభూరాజరాజేశ్వరస్వామి ఆలయానికి భక్తులు విచ్చేసేందుకు రవాణశాఖ ఏర్పాట్లు చేసి ప్రత్యేకంగా బస్‌సర్వీసులను నడిపేందుకు సిద్దమైంది. ఆలయమంతా సిసి కెమెరాలో వీక్షించేందుకు పోలీస్‌శాఖ సకల ఏర్పాట్లను చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు విద్యుద్ధీపాలంకరణతో పాటు రక్షితమంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తోంది. దీంతో పాటు ఆలయానికి విచ్చేసిన భక్తులు అనారోగ్యానికి గురైతే ప్రాథమిక చికిత్సలు నిర్వహించేందుకు మెడికల్ క్యాంప్‌ను సైతం నెలకొల్పుతున్నారు. అలాగే భక్తులకు ఇక్కట్లకు గురి కాకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసి ఆలయ ప్రవేశానికి పోలీస్‌శాఖ హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్‌తో పాటు సిఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ తోట మహేష్‌లు పకడ్బందీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తుంది. భక్తులు వేసవితాపాన్ని తట్టుకునేలా షామియానాలు ఏర్పాటు చేయించారు. ఈ మేరకు మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాట్లకు సంబంధించి హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ సమీక్షాసమావేశం నిర్వహించి ఏర్పాట్లకు సకల సౌకర్యాలు కల్పించాల్సిందిగా అధికారయంత్రాగాన్ని ఆదేశించారు. మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్దిపేట జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, హైదరాబాద్ తదితర దూరప్రాంతాల నుండి భక్తులు అనేకంగా విచ్చేస్తుంటారు. పొట్లపల్లి ఆలయంతో పాటు హుస్నాబాద్ పట్టణంలో వెలిసిన పురాతన కాకతీయుల కాలంనాటి సిద్దేశ్వరగట్టుపైన ఉన్న శివాలయం, పట్టణంలోని శ్రీమరకతలింగేశ్వరస్వామి ఆలయంలో సైతం మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. మత్స్యవాతారంలో ఉన్న సిద్దేశ్వరగుట్టపై ఉన్న శివాలయం ప్రతీతి చెందిన ఎంతో ప్రాశస్తమైనదిగా భక్తుల పూజలకు అనుకూలమైందని ఆలయ పూజారి రామక లక్ష్మణ్‌శర్మ వివరిస్తున్నారు.

### స్వయంభూ పార్వతీ భ్రమరాంబసమేత మల్లిఖార్జునస్వామి శైవక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

పొట్లపల్లి గ్రామంలో వెలిసిన శ్రీస్వయంభూ పార్వతీభ్రమరాంబ మల్లిఖార్జునస్వామి పురాతనమైన శైవక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా బ్రభోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆలయంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారులు మఠం మహేశ్వర్, మఠం భద్రయ్యలు భక్తులకు సూచించారు.



పురాతన సిద్దేశ్వరాలయం



మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షులు కోణం విఠల్

## కెసిఆర్ పాలనలో అభివృద్ధి శూన్యం

**-బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్**

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో అభివృద్ధి శూన్యమని బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్, మండల పరిశీలకులు పత్రి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామోజిపల్లి గ్రామంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారన్నారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు గ్రామాలలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు మంగలి కృష్ణ, శ్రావణ్‌కుమార్, రాజమళ్ల సాయిలు, కృష్ణ, విశ్వనాథం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

**-ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**



భీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగానిలుస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ క్యాంపు కార్యాలయంలో పార్టీ సభ్యత్వ భీమా చెక్కును అందజేశారు. మండల పరిధిలోని మక్త లక్ష్మాపురం గ్రామానికి చెందిన రామయ్యగారి సతీష్ మరణించినందున అతని తల్లి పాపమ్మకు మంజూరైన రూ.2 లక్షల సభ్యత్వ భీమా చెక్కును ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచి కవితా రమేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్, నాయకులు యాదయ్య, పిట్ల రమేష్, పల్లె రవి తదితరులు పాల్గొన్నారు.

## కురువగడ్డ సమీపంలో ఆర్టీసీ బస్సుల స్పెషల్ క్యాంపు ప్రారంభం



ఆర్టీసీ బస్సుల స్పెషల్ క్యాంపును ప్రారంభిస్తున్న ఆర్ఎం సుదర్శన్

**కొల్చారం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలో కురువగడ్డసమీపంలో మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయల జాతర ఆర్టీసీ బస్సుల స్పెషల్ క్యాంపును శుక్రవారం ఆర్ఎం సుదర్శన్ డిప్యూటీ ఆర్ఎం దైవాదీనం, డీఎం రవించదర్, డీఎం మల్లేశయ్యలతో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా క్యాంపులో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. యాత్రికుల సేవలో ఎల్లప్పుడూ అంకిత భావంతో పని చేయాలని సూచించారు. వనదుర్గామాత ఆశీస్సులతో అందరూ ఆర్టీసీ తరపున ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ క్లర్క్ జులకంటి సంగమేశ్వర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్ఎం సంగీత, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి : సర్పంచ్ సుభాస్‌రాథోడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :**



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ సుభాష్‌రాథోడ్

అంచెలంచెలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు కిషన్‌తండా సర్పంచ్ కేతావత్ సుభాష్‌రాథోడ్ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్యాతండాలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సహకారంతో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో మంజూరైన రూ.15 లక్షలతో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంకా గ్రామంలో అవసరమైన పనులను త్వరలో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ చవన్ రాములు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చవాన్‌బాబు, రమేష్, సంతోష్, జయరాం, నర్శనాయక్, మెగావత్ బాబు పాల్గొన్నారు.

## సమస్యలపై పోరాడినవాడే నిజమైన నాయకులు

**-టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి**

**మెదక్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** నిత్యం ప్రజల్లో ఉండే వారికే కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తుందని, పార్టీలో పదవులు తీసుకునేవారు కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రొండ మల్లారెడ్డితో కలిసి మాట్లాడారు. హాత్ సే హాత్ జోడో యాత్రపై అన్ని ప్రాంతాల్లో సమీక్షలు జరిపి ఏకతాటిపైకి తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలతో కలిసి నడిచేవారే నిజమైన కాంగ్రెస్ నాయకులని భావిస్తున్నట్లు హరివర్ధన్‌రెడ్డి, రొండ మల్లారెడ్డి అన్నారు. నిజమైన నాయకుడు రేవంత్‌రెడ్డి అని గుర్తించే పీసీసీ పగ్గాలు అప్పగించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. పైరవీలు చేసేవారికి పదవులు ఇవ్వరాదనే సంకేతం పార్టీ అధిష్టానం ఇచ్చిందనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిత్యం ప్రజలకు కార్యకర్తలు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎటువంటి ఆదేశాలు ఇచ్చినా కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించే వరకు కలిసిగట్టుగా శ్రమించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం శ్రమించే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, డాక్టర్ రొండ మల్లారెడ్డిలు మాట్లాడుతూ అన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు బారిగేట్ల అందజేత

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** పోలీస్‌స్టేషన్‌కు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు నాలుగు బారిగేట్లను ఎస్ఐ బాలరాజుకు శుక్రవారం అందించారు. కొప్పోలు మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఈ బారికేడ్లను అందించినట్లు ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు తెలిపారు. ఈ సందర్భంగా దత్తును ఎస్ఐ బాలరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీ రమేష్, నాయకులు అడివయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో 'తొగుట' సస్యశ్యామలం

## మంత్రి హరీష్‌రావు



గోదావరి జలాలను విడుదల చేస్తున్న మంత్రి హరీష్‌రావు, ఎంపి

**తొగుట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** అలుపెరుగని కర్తవ్యదీక్ష దక్షతతోనే నాడు తెలంగాణ సాధించిన సిఎం కెసిఆర్ నేడు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పంట పొలాలకు గోదావరి నీళ్లను అందిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. తొగుట మండల పరిధిలోని తుక్కాపూర్‌లోని కాళేశ్వరం ప్రాజెక్టు 12వ ప్యాకేజీ నుంచి మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డితో కలిసి శుక్రవారం మల్లన్నసాగర్ ప్రధానకాల్వ నీళ్లను విడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఫలితమే నేడు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గండు కరువులో గోదావరి జలాలలను చెరువు, కుంటల్లోకి విడుచుకుంటున్నామన్నారు. ఒకప్పుడు కరువు, కాటకాలతో కొట్టుమిట్టాడిన ఈ ప్రాంతం నేడు గోదావరి జలాలతో సస్యశ్యామలం అవుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరాకు నీళ్ల రాలేదంటున్న ప్రతిపక్ష నాయకులు కూడవెల్లి వాగులో పారుతున్న గోదావరి జలాలను చూసి మాట్లాడాలన్నారు. నోరు తెరిస్తే ప్రతిక్షపలు అబద్ధాలు మాట్లాడుతారని తెలిపారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకల అనంతరం కాలువలో గోదారమ్మకు వారు పూలు చల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజాశర్మ, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు భస్వ రాజ్, మారెడ్డి రవీందర్‌రెడ్డి,రాజమౌళి, రవీందర్ రెడ్డి, గజ్జల సాయిలు, బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, హరి కృష్ణరెడ్డి, కొమురయ్య, జీడిపల్లి రాంరెడ్డి, కనకయ్య, కలిమొద్దీన్, గోవర్ధన్‌రెడ్డి, చంద్రం, మల్లయ్య, నర్సింహులు, స్వామి, శరత్,రాంరెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, రఘోత్తంరెడ్డి, శ్రీశైలం, రమేష్, కనకయ్య, ఐలయ్య, మల్లేశం, బిక్షపతి, సంతోష్, సురేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అరుణ్, అనిల్, వికాస్, రమేష్, బాలరాజు, స్వామి, రాజు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

## జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ



జిల్లా పరిషత్ చైర్మన్‌కు డైరీ, క్యాలెండర్ అందజేసి సన్మానిస్తున్న పిఆర్‌టియు నాయకులు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు కోరిన విధంగా బదిలీలు, పదోన్నతులు సిఎం కెసిఆర్ చేపట్టారని ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు ఉన్న త్వరలో పరిష్కారం అవుతాయని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని అమె స్వగృహంలో శుక్రవారం పిఆర్‌టియు నాయకులు కలిసి డైరీ, క్యాలెండర్‌ను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సిఎం కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని మన ఊరు మన బడి పథకం అమలు చేస్తున్నారని తెలిపారు. మన ఊరు మన బడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి పిఆర్‌టియు కృషి చేయాలన్నారు. ఈ ఏడు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే మరో సారి మొదటి స్థానంలో నిలువాలన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్ శర్మ, గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అస లక్ష్మణ్, ముక్క రమేష్, వివిధ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ప్రతినిధులు రామచంద్రారెడ్డి, కిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, జనార్ధన్, విద్యాసాగర్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.



మౌనదీక్షచేస్తున్న నర్సింహారెడ్డితో మాట్లాడుతున్న సర్పంచ్ భానుప్రకాష్‌రావు

## ఇంటి స్థలం కోసం మౌనదీక్ష

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):** తమ ఇంటి స్థలం తమకే దక్కాలని ఓ వ్యక్తి మట్టి సత్యాగ్రహానికి, మౌన దీక్షకు దిగిన సంఘటన జగదేవ్‌పూర్ మండలంలోని తీగుల్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి పేరుపై ఉన్న సర్వే నెం.666లోఉన్న 30 గుంటల భూమిలో 20 ఏళ్ల క్రితం బీడి కార్మికులకు ఇళ్ల స్థలాల కోసం పట్టాలు అందించారు. కాగా నర్సింహారెడ్డి 60 గజాల ఇంటి స్థలం తన పేరుపై ఉందని, ఇల్లు కట్టుకుందామనుకుంటే కాలనీకి చెందిన కొంత మంది మట్టి పోశారని, స్థలం నుండి మట్టి తీయాలని పలు మార్లు కాలనీవాసులను కోరినా తీయకపోవడంతో శుక్రవారం ఇంటి స్థలంలోనే మట్టి సత్యాగ్రహ మౌనదీక్షను చేపట్టారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు ఘటనా స్థలానికి చేరుకొని బాధితునికి నచ్చజెప్పి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు.

## సిసి రోడ్డు పనుల పరిశీలన

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** మున్సిపల్ పరిధిలోని సింగాపురం వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కు మార్, కౌన్సిలర్ చంద్రమౌళి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను చైర్‌పర్సన్ ఆదేశించారు. ఈకార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భరత్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, రాజ్‌కు మార్, సిరన్న, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి మాణిక్యరెడ్డి

## ఛత్రపతి మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** ఛత్రపతి మహారాజ్ జయంతి వేడుకలు ఈనెల 19న ఘనంగా నిర్వహించాలని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. ఎంపిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. బిఆర్ఎస్ యూత్ విభాగం అధ్వర్యంలో పెద్దయెత్తున్న జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీ చూపిన అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. యువత ఛత్రపతి మహారాజ్‌ను అదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు శ్రీనివాస్, ఉమేష్‌చంద్ర, శ్రీహరి యాదవ్, వెంకటేశం, పాపయ్య, రామచంద్రం, ఎల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును పకడ్బందీగా నిర్వహించాలి

**షాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :**

కంటివెలుగును పకడ్బందీగా నిర్వహించాలని డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేసారం గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సర్వేంద్రియా నాం నయనం ప్రధానం అని, శరీర అవయవాలల్లో అన్నింటికన్న కీలకమైనవీ, ముఖ్యమైనవి కళ్లు అని అన్నారు. కంటికి వచ్చు జబ్బులను ఎప్పుడు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేది చూపు ఒక్కటేనన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో దామోదర్, వైద్యాధికారులు మిన్‌జోద్దీన్, గోపాల్ తదితరులు ఉన్నారు.



క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

## యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**మామిడి మోహన్‌రెడ్డి**

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** క్రీడలు శారీరక, మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని..యువత క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనాఉందని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిరుదొడ్డిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్బర్‌పేట-భూంపల్లి, మిరుదొడ్డి మండలాల్లోని యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్‌లో గెలుపు కోసం కృషిచేయాలన్నారు. క్రీడలో క్రమశిక్షణను అలవరుస్తాయన్నారు. యువకులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాతనే క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. భవిష్యత్‌లో ఫౌండేషన్ అధ్వర్యంలో సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ప్రజాహిత ఫౌండేషన్ ప్రతినిధులు ప్రవీణ్, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న పబ్బా మహేష్‌గుప్త

**మెదక్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** అల్లీపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త దాసురాములు తండ్రి సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను శివ్వంపేట జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్త పరామర్శించి రూ. 5 వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు. అదేవిధంగా శివ్వంపేటకు చెందిన సోమసాని పెద్ద లక్ష్మీ మృతి చెందడంతో మహేష్‌గుప్త రూ. 5 వేల ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకుల అందజేశారు. మహేష్‌గుప్త వెంట సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, అల్లీపూర్ సర్పంచి సుగుణ శ్రీనివాస్, ఉప సర్పంచి దస్రు నాయక్, నాయకులు వంజరి కొండల్, లక్ష్మీనర్సయ్య, ముద్దగళ్ల రాజు, అశోక్, వంజరి గౌరీశంకర్, పంబాల సంతోష్, షేక్ అలీ ఉన్నారు.

## వరిలో చీడ పీడలపై రైతులకు అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న కెవికె శాస్త్రవేత్త రవికుమార్

**నర్సాపూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** రైతులు యాసంగి వరి పంటలపై వచ్చే చీడపీడల గురించి అవగాహన ఉండాలని కెవికె శాస్త్రవేత్త రవి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలపరిధిలోని ఇబ్రాహీంబాద్ గ్రామంలో వరి పంటల చీడపీడల నివారణ చర్యల పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెవికె శాస్త్రవేత్త రవికుమార్ మాట్లాడుతూ వరిలో మొగిపురుగు, ఎండుతెగులు, గంధకం దుష్పబావాలను, జింక్ లోప లక్షణాలను నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతులు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయ సాగు విధానం, విచక్షణ రహితంగా రైతులు వరి పంటల్లో పెట్రోల్, డీజిల్‌ను పిచికారి చేస్తున్నారని తెలిపారు. దీంతో భూమి సారవంతం తగ్గిపోతుందని అవి వాడవద్దని తెలిపారు. అంతేగాక పంట మార్పిడి పద్దతి పై వారికి తెలియజేశారు. జింక్‌లోప నివారణకు మొగి పురుగు నివారణకు,అగ్గి తెగులు నివారణకు ఏయె మందులు పిచికారి చేయాలో ఏవిదంగా మందులు కలిపి పిచికారి చేయాలో రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో కెవికె శాస్త్రవేత రవికుమార్ తో పాటు మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్, ఏఈఓలు తేజస్విని, శిరీషా, రుతు, ప్రసాద్, సింధు, గ్రామ సర్పంచ్ యశోదసత్యనారాయణ, ఉప సర్పంచ్ పోచయ్య, రైతుబంధు సమితీ కోఆర్డినేటర్ కొండల్‌రెడ్డి, సత్తయ్య, గ్రామ రైతులు మల్లారెడ్డి, శివ్వయ్య, లక్ష్మయ్య, మొగులయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

## రక్తం మానవాళికి అవసరం : జడ్‌పిటిసి

**వర్గల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):** రక్తం మానవాళికి అవసరమని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ పేర్కొన్నారు. గజ్వేల్‌లో జరిగిన సిఎం కెసిఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ మాట్లాడుతూ మానవులకు అవసరమైన రక్తం దానం చేయడం ఆనందంగా ఉందన్నారు. మనిషికి ప్రమాద సమయంలో అవసరమైనది రక్తం కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి హరీష్‌రావు, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు రక్తదానం చేసిన బాలమల్లుయాదవ్‌ను అభినందించారు.

# ఘనంగా ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

**మెదక్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత, సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.గంగాధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు. అనంతరం క్యాంపు కార్యాలయం వద్ద సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అలాగే మాతశిశు హాస్పిటల్‌లో రోగులకు,ఓల్డ్‌ఏజ్ హోమ్‌లో వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ ఆరెల్లి మల్లికార్జున్‌గౌడ్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, కౌన్సిలర్లు జయరాజ్, నర్వ లక్ష్మీనారాయణగౌడ్, ఆర్.కె.శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, మెదక్ రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, అరవింద్‌గౌడ్, సలాం, జుబేర్ అహ్మద్, చాంద్, సాంబశివరావు, పాపయ్య, నవీన్, బాలయ్య, మహేష్, మోహన్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారం మండలంలో...**

**కొల్చారం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ దేశానికే ఆదర్శమని, ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని కొల్చారం మండల ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్ అన్నారు. శుక్రవారం కొల్చారంలో మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన బస్టాండ్‌లో ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పిలుపు మేరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకల్లో భాగంగా వృద్ధులకు, మహిళలకు సొసైటీ డైరెక్టర్ దోమకొండ దేవదాసు, పాండ్ర వెంకటేశంలతో కలిసి దేవన్నగారి శేఖర్ పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దోమకొండ దేవదాసు, పాండ్ర వెంకటేశం, పాల్వంచ శ్రీనివాస్‌గౌడ్, మొల్ల బాబు పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేటలో...**

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం పెద్ద శంకరంపేటలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీడీవో రఫీక్ ఉన్నీసా, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీరమేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు, ఎంపిటీసీ వీణ సుభాష్‌గౌడ్, వైద్యాధికారులు డాక్టర్ వికాస్, సారిక, నాయకులు విగ్రం వేణుగోపాల్‌గౌడ్, శంకర్‌గౌడ్, చాకలి నారాయణ, లక్ష్మణ్, ఏపీవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలను రామాయంపేటలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హాజరై కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం, కౌన్సిలర్ దేమె యాదగిరి, పాక్స్ డైరెక్టర్ పోచమ్మల ఐలయ్య, పార్టీ నాయకులు దేవుని రాజు, మర్కు దత్తు సాగర్, మెట్టు యాదగిరి, చింతల రాములు, ఐరేని పృథ్వీరాజ్‌గౌడ్, నాగేశ్వర్‌రెడ్డి, కన్నాపురం కృష్ణాగౌడ్, దాకి శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**శివ్వంపేటలో...**

**మెదక్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎం కేసీఆర్ అమలుచేస్తున్న పాలన విధానం ఆదర్శంగా నిలుస్తుందని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, శివ్వంపేట, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ అన్నారు. సిఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శివ్వంపేటలో సమావేశం నిర్వహించారు. అంతుకుముందు భారీ ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చంద్రాగౌడ్, పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచులు లావణ్య మాధవరెడ్డి, బాలమణి నరేందర్, అనూష అశోక్‌గౌడ్, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, చంద్రకళ శ్రీశైలంయాదవ్, భారతి భిక్షపతి, శ్రీనివాస్‌యాదవ్, అశోక్, పార్వతి సత్యం, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, ఎంపీటీసీ సభ్యులు సత్తిరెడ్డి, దశరథ, గోవింద్ నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, షఫీయోద్దీన్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, నర్సారెడ్డి, ఆంజనేయులు, యుద్ధంరెడ్డి, గేమ్ సింగ్ నాయక్, గన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిఎం కెసిఆర్ భారీ చిత్రపటానికి పంచామృతంతో అభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరి నొకరు తినిపించుకుంటు సిఎం కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తు టపాకాయలు పేల్చి వేడుకలను జరుపుకున్నారు. అనవంతరం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, ఫైడి శ్రీధర్‌గుప్త,జడ్పిటీసీ బాబ్యానాయక్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్, నాయకులు హబీబ్‌ఖాన్, పంబళ్ళ బిక్షపతి, కుమ్మరి నాగేశ్, కమ్మరి కృపాచారి, సాగర్, రాకేశ్‌గౌడ్, సూరారం నర్సింలు, జ్ఞానేశ్వర్, సర్వేష్, సర్పంచ్‌లు సామ్యానాయక్, మూసాపేట రవి పాల్గొన్నారు.

**దివ్యాంగుల వికాస కేంద్రంలో...**

**నర్సాపూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** దివ్యాంగుల వికాస కేంద్రంలో శుక్రవారం సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేస్కేల్ అసెంబ్లీలో ప్రకటించిన సందర్భంగా సెర్ప్ సిబ్బందితో పాటు మండల సమాఖ్య, వికాస కేంద్రం సిబ్బంది దివ్యాంగ పిల్లలు కలిసి సిఎం కెసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్‌కట్‌చేసి సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పిల్లలకు, ఐపిఓఎస్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మార్గం గౌరిశంకర్, సిసి లు దేవిసింగ్, బాగ్య, ప్రవీణ, రవిందర్, ఆంజనేయులు,సమత అకౌంటెంట్ మల్లేషం, ఆపరేటర్ సురేశ్, సిఆర్‌పి స్వప్న, ఆయా కమలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మోతేలో స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**దుబ్బాక(అక్బర్‌పేట-భూంపల్లి)/మిరుదొడ్డి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతే ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిఈవోగా డెవిడ్ రాజు, ఎంఈవోగా బోరేమ్ కీర్తన, హెచ్‌ఎంగా నూనె తేజశ్వీని, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా నర్మెట రషిత్‌కుమార్, ఉపాధ్యాయులుగా మాచాపురం నిత్యశ్రీ, పావని,ఎసిక, పూజ, నిఖిత, హర్షిత్, అజయ్, ధర్మన్‌లు వ్యవహారించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అబ్రహం , ఉపాధ్యాయులు రాములు, సత్యంరెడ్డి, మంజుల, మమత పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**



పెద్దచెప్యాలలో స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు

మండల పరిధిలోని పెద్దచెప్యాల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహారించి తోటి విద్యార్థులకు విద్యబోధన చేశారు. డీఈవోగా జోసెఫ్, ఎంఈవోగా సాయిచరణ్, హెచ్‌ఎంగా ప్రణయ్‌లు వ్యవహారించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది కిష్టారెడ్డి, విట్టాల చంద్రశేఖర్, లోకేష్, మల్లేశం, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌లో చేరిన సర్పంచ్



మంత్రి, ఎంపి సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరుతున్న సర్పంచ్

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మెదక్ ఎంపి, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో మండల పరిధిలోని పెద్దచెప్యాల బిజెపి సర్పంచ్ మాచాపురం లక్ష్మి యాదగిరి శుక్రవారం అ పార్టీకి రాజీనామా చేసి బిఅర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు సర్పంచ్ లక్ష్మి యాదగిరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో బిఅర్‌ఎస్ నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, దౌల్తాబాద్ పార్టీ మండల అధ్యక్షులు రణం శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధే బిఆర్‌ఎస్ పార్టీ లక్ష్యం

**మెదక్ ఎంపి, బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి**



మహిళ సంఘాలకు కుర్చీలు అందిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ప్రజలు మెచ్చిన నాయకుడు సిఎం కేసిఆర్ అని మెదక్ ఎంపి, బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సిఎం కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పందరి రాజాలక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో గ్రామంలో మహిళ సమాఖ్య సంఘాలకు 80 కుర్చీలు, 4 ఎగ్జిక్యూటివ్ కుర్చీలు, 4 టేబుళ్లను కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో మహిళ సంఘానికి అందించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావును సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన రాష్ట్ర అభివృద్ధి కేవలం సిఎం కేసిఆర్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తీగల మంజులబాల్ నర్స గౌడ్, ఎంపిపి కొత్త పుష్పలతకిషర్ రెడ్డి, జడ్పిటిసి కడతాల రవిందర్ రెడ్డి, ఏపిఎం డాకయ్య, ఉప సర్పంచ్ పెద్దోల్ల బాబు, పాపగారి శ్రీను, గడ్డ యాదగిరి, పందరి శ్రీనివాస్ రావు, కడతాల నర్సా రెడ్డి, గుర్రల శ్రీనివాస్, గ్రామ పెద్దలు, మహిళ సంఘం అధ్యక్షురాల్లు, నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సిద్దిపేట అంటే ఇదేనా ?

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్**

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** ప్లాస్టిక్ రహిత సిద్దిపేటగా మారేందుకు సిద్దిపేట పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు, ఫ్లెక్సీలను బ్యాన్ చేస్తున్నట్లు ప్రకటించిన మున్సిపల్ అధికారులు బిఅర్‌ఎస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను తొలిగించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని..ప్లాస్టిక్ రహిత సిద్దిపేట అంటే ఇదేనా అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్(అత్తు) ప్రశ్నించారు. శుక్రవారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. సిద్దిపేట పట్టణంలో ఫ్లెక్సీలు దర్శనమిస్తున్న పట్టించుకోకపోవడంతో మున్సిపల్ అధికారులు పనితీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. పాత బస్టాండువద్ద పెద్ద ఎత్తున్న ఫ్లెక్సీలు పెట్టడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే ఒక్క రోజులోనే తొలిగిస్తారని అదే అధికార పార్టీకి చెందిన ఫ్లెక్సీలను రోజులు గడుస్తున్న ఎందుకు తొలిగించడం లేదన్నారు. మున్సిపల్ అధికారులు బిఅర్‌ఎస్ పార్టీ తొత్తులుగా మారి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని అరోపించారు. ఇప్పటికైనా ఫ్లెక్సీలను తొలిగించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మాజర్ మాలిక్, మధు, గయాజుద్దీన్, నదీమ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

# దేశానికే ఆదర్శం రైతుబంధు, బీమా

## సిఎం జన్మదిన వేడుకల్లో ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్రం సాధించిన కారణజన్ముడు సిఎం కెసిఆర్ అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సిఎం జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కానే కాదు రానే రాదు అన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సాధించారని తెలిపారు. రైతుబంధు, బీమా పథకాలు దేశానికే అదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, పాల సాయిరాం, మెర్గు మహేష్, నాయకులు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**

సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా కోనాయిపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో బిఆర్‌ఎస్ శ్రేణులు పూజలు నిర్వహించి స్వీట్లుపంచుకొని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు శ్రీకాంత్ రెడ్డి, సోమిరెడ్డి, రాగుల సారయ్య, మైపాల్‌రెడ్డి, రమేష్ గౌడ్, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అజీజ్, బిక్షపతి, రాజేంద్ర, వెంకటేశం, బాబు, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**

సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని కొమురవెల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గీస బిక్షపతి, ప్రజాప్రతినిధులు సిద్ధప్ప, తలారి కీర్తన కిషన్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**

మండల కేంద్రంలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిఅర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ మల్లేశం, అర్చకులు చిట్టాల రాజపున్నయ్యశర్మ, నాయకులు బలిజ రమేష్, మద్దెల చంద్రం, శేఖర్ పాల్గొన్నారు.

**దుబ్బాకలో...**

దుబ్బాక పట్టణ మున్సిపల్ కార్యాలయంలో కెసిఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లుపంచుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గన్నె వనితభూంరెడ్డి, ఎఎంసి చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ అధికం సుగుణ బాలకిషన్, వార్డు కౌన్సిలర్లు, మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎం.డి. కలీల్, బిఅర్‌ఎస్ నాయకులు పల్లె వంశీకృష్ణగౌడ్ పాల్గొన్నారు. కాగా అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్‌లో బిఅర్‌ఎస్ నాయకులు కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఖాజీపూర్‌నుంచి యాదాద్రివరకు పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని పాదయాత్రను ప్రారంభించారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో కెసిఅర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో బిఅర్‌ఎస్ నాయకులు జీడిపల్లి రవి, ప్రజాప్రతినిధులు, ఎంపిటిసిలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**తొగుట మండలంలో...**

తొగుట మండలంలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని తొగుట-రాంపూర్ శ్రీమదనానంద శారదా క్షేత్రంలో సిఎం కెసిఆర్ ఆయుఅరోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కె.హరికృష్ణరెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ యాదగిరి, ప్రజాప్రతినిధులు గోవర్ధన్‌రెడ్డి, కలిమొద్దీన్, వెల్పేల స్వామి, శరత్, నర్సింలు, మల్లయ్య, రాంరెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, రమేష్, రఘోత్తంరెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరు మండల కేంద్రంలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, మండల బిఅర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కాముని ఉమేష్‌చంద్రం, నముండ్ల రామచంద్రం, ములకల కనకరాజు, కీసర పాపయ్య, ఇట్టబోయిన శ్రీనివాస్, పానుగంటి శారద రమేష్, కాల్వ ఎల్లయ్య, ములకల కుంటయ్య, మేడి కాయల వెంకటేశం, రవీందర్‌రెడ్డి, మొసర్ల మధుసూదన్ రెడ్డి, శ్రీహరి యాదవ్, లింగం, మహేందర్‌రెడ్డి, రామచంద్రం, సదానందంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిఎం కెసిఅర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, నాయకులు కచ్చు రాజయ్య, చింతకింది శ్రీనివాస్‌గుప్తా, బెల్ల ఐలయ్య, బండి రమేష్, శేఖర్‌బాబు, బోనగిరి శ్రీనివాస్, వంగల నరేష్, దేవయ్య, మోహన్, తిరుపతి, శివ, సుదర్శన్, సంతోష్, తిరుపతి, సంపత్, రవి, శ్రీనివాస్, ప్రభాకర్, అర్జున్, గణేష్, అంజిరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**రాయపోల్ మండలంలో...**

**రాయపోల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

సిఎం కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా రాయపోల్ మండల వ్యాప్తంగా సిఎం కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాయపోల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసి కెక్ కట్ చేసారు దుబ్బాక నియోజకవర్గ బీఅర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కెసిఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యలతో జీవించాలని దేవున్ని కొరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసీ లింగాయపల్లి యాదగిరి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, సర్పంచ్ మౌనిక, రైతుబంధు మండల అధ్యక్షులు రేకుల మున్నా, నాయకులు స్వామి, జగపతిరెడ్డి, బాసన్ జనార్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, నవీన్‌గౌడ్, నామసాని స్వామి, మురళిగౌడ్, నాగులు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో...**

**మర్కుక్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**

ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కె.చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు వేడుకలను శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్‌పల్లి శ్రీ బాట లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి సర్పంచ్ మంజులశ్రీరాములు, ఎంపిటిసి నరేందర్‌తో కలిసి సిఎం కెసిఆర్ ఆయురారోగ్యాలతోఉండాలని ఆయన పేరుపై అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని సుభాష్‌చంద్రబోస్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్, గాయత్రిబాల్ నర్సయ్య, బిఆర్‌ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్, నాచారం చైర్మన్ హరిపంతులు, ఉపసర్పంచ్‌లు మహేష్, ఆంజనేయులు, నాయకులు వెంకట్‌రెడ్డి, కనకయ్య, మహేష్, పాములపర్తి కరుణాకర్, భీమ్‌రాజ్, రామరాజు, నర్సింలు, శ్రీను, కృష్ణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్‌లో...**

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్ పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి జన్మదిన కేక్ కట్‌చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. చాట్లపల్లి గ్రామానికి చెందిన జిల్లా తెరాస నాయకుడు దాసరి అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 55 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, ఎంపిటిసి కవితశ్రీనివాస్ రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, నాచారం ఆలయ డైరెక్టర్ బుద్ద నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, బిఆర్‌ఎస్‌నాయకులు పాల్గొన్నారు.



ఎంపిడివోకు వినతిపత్రం అందచేస్తున్న సర పంచ్ బానోతు రవిందర్‌నాయక్

## పంచాయతీ భవనాన్ని గొల్లపల్లిలో నిర్మించాలి

**అక్కన్నపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** కేశ్‌నాయక్‌తండ గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి 20లక్షల రూపాయల నిధులను కేటాయించగా ఈ నిర్మాణం కేశ్‌నాయక్ తండా అనుబంధ నాలుగు గ్రామాలైన గొల్లపల్లి గ్రామంలో చేపట్టాల్సిందిగా సర్పంచ్ బానోతు రవిందర్‌నాయక్ ఎంపిడివో సత్యపాల్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ నిర్మాణం విషయంలో గ్రామానికి గతంలో మంజూరైన ప్రాథమిక పాఠశాల భవనాన్ని సైతం ఇక్కడి ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో గొల్లపల్లిలోనే నిర్మించారని ప్రస్తుతం మంజూరైన పంచాయితీ భవనాన్ని సైతం అందరికి జనాభా ప్రాతిపదికన అందరికి అందుబాటులో ఉండే విధంగానే ఉండాలనే భావనతో వినత చేస్తున్నామని రవిందర్‌నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు బండి ప్రమీల,బండి రవి,భూక్య రమేష్, గుగులోతు కిషన్, తండ ప్రముఖులు భూక్య గోప్యనాయక్, రాజూనాయక్, వీరన్ననాయక్, గుగులోతు తిరుపతి నాయక్, నానూనాయక్, భీమ్లానాయక్, భాస్కర్‌నాయక్, జేమ్లానాయక్, మదన్‌నాయక్, గొల్లపల్లి మహిళా గ్రూపుకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యవరణ పరిరక్షణకు పాటుపడాలని సిద్దిపేట ఎఎంసి చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సులు అన్నారు. సిఎం కెసిఅర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత మార్కెట్ యార్డులో వారు మొక్కలు నాటి మాట్లాడారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత సిఎం కెసిఅర్‌దేనని తెలిపారు. బిఅర్ ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు పేదల, రైతుల, మహిళ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. మంత్రి హరీష్ రావు కృషితో సిద్దిపేట సమీకృత మార్కెట్ దేశంలోనే ఇతరులకు అదర్శంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్‌లో సమీకృత మార్కెట్‌ను మంత్రి హరీష్‌రావు సహకారంతో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కనకరాజు, ఎఎంసి వైస్ చైర్మన్ గంప రాంచం ద్రరావు, కౌన్సిలర్ గుండ్ల యోగి, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, బిఅర్‌ఎస్ నాయకులు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, పయ్యావుల ఎల్లం పాల్గొన్నారు.




సమీకృత మార్కెట్ యార్డులో మొక్కలు నాటుతున్న ఎఎంసి చైర్మన్ విజిత, మున్సిపల్ చైర్మన్ మంజుల



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి

## బాధిత కుటుంబానికి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శ

**రాయపోల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** రాయపోల్ మండల పరిధిలోని టెంకంపేట గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతి నర్సింలు తండ్రి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఅర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి వారిని శుక్రవారం పరామర్శించారు. ఎంపీ వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గుప్తా, రైతుబంధు మండల అధ్యక్షులు రేకుల మున్నా తదితరులు ఉన్నారు

## అపోలో కళాశాలలో కంటి వైద్య శిబిరం

**హుస్నాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని 16వార్డుకు సంబంధించిన కంటివెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆకుల రజితవెంకన్న మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక రూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జనగామ రత్నమాలరవీందర్‌రావు, పెరుక భాగ్యరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఐలేని శంకర్‌రెడ్డి, అయూబ్‌పాషా, కమిషనర్ రాజమల్లయ్య, వైద్యబృందం పాల్గొన్నారు.

## నాచారంలో ఉచిత పశువైద్య శిబిరం

**వర్గల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):** మండలంలోని నాచారం గ్రామంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సృజన ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని పశువులను వారు పరీక్షించి 20 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, 4 పశువులకు కృత్రిమ గర్భాదారణ, 9 పశువులకు సాధారణ చికిత్సలు, 15 దూడలకు నట్టల నివారణ మందులు వేసినట్లు తెలిపారు. పశువులు ఎదకు రావడానికి వాటికి కావాల్సిన మినరల్ మిక్చర్ మందులను పాడి రైతులకు అందజేశారు.కార్యక్రమంలో వర్గల్ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, పశువైద్య సిబ్బంది జెవిఓ లక్ష్మణ్, ఎల్‌ఎస్ఏ రాజిరెడ్డి, గోపాలమిత్రలు, రైతులు పాల్గొన్నారు.

## పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థిక వృద్ధి

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):** ప్రభుత్వం రాయితీపై అందించే పెరటి కోళ్ళను రైతులు పెంచుకోవడం వల్ల ఆర్థిక వృద్ధి సాధించవచ్చని జగదేవ్‌పూర్ మండల ఎంపిపి బాలేషంగౌడ్ అన్నారు. మండలకేంద్రంలో శుక్రవార పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పెరటి కోళ్ళ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కొత్త లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి బాలేషంగౌడ్‌లు హాజరై రైతులకు పెరటి కోళ్ళను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 75 శాతం రాయితీపై రైతులకు పెరటి కోళ్ళు అందిస్తుందని, మండల వ్యాప్తంగా రెండు విడతలుగా 171 దరఖాస్తులు వచ్చాయని, మొదటి విడతలో భాగంగా శుక్రవారం 136 మందికి 3400 పిల్లలను పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ బింగి మల్లేశం, పశువైద్యాధికారిణి శ్వేత, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, బాలకిషన్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, విఏ శ్రీనివాస్, స్వామి, ఓఎస్ హరిప్రసాద్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఖమ్మం జిల్లాలో ఆయిల్‌ఫామ్ తోటను పరిశీలిస్తున్న రైతులు

## ఖమ్మం జిల్లాలో పర్యటించిన మర్కుక్ మండల రైతులు

**మర్కుక్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):** రైతులు సాంప్రదాయ పంటలకన్నా ఆయిల్‌ఫామ్ తోటలను సాగు చేసుకుంటే అధిక ఆదాయం పొందవచ్చని రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆయిల్‌ఫామ్ తోటల సాగుకు ప్రోత్సహిస్తుంది. ఇందులో భాగంగా శుక్రవారం ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేట, దమ్మపేట మండలాల్లో రైతులు సాగుచేసిన ఆయిల్‌ఫామ్ తోటలను వ్యవసాయ శాఖ, ఆయిల్‌ఫెడ్ అధికారుల ఆధ్వర్యంలో మర్కుక్ మండల రైతులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి అధికారులు రైతులు సాగుచేసిన పంటవివరాలను రైతు బృందానికి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మంజుల శ్రీరాములు, ప్రసన్న సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, చేబర్తి రైతు కమిటీ అధ్యక్షుడు జాలని బాల్‌నర్సయ్య, రైతులు వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, వ్యవసాయ అధికారులు రజినికాంత్, విష్ణు, అశ్విని, విజయ్, రైతులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఇస్లావత్ రవీందర్‌నాయక్

**హుస్నాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** తెలంగాణ గిరిజన సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా ఇస్లావత్ రవిందర్‌నాయక్‌ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమాసాహెబ్ ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా బానోతు వెంకటేష్‌లను ఏకగ్రీవంగా న్నుకున్నట్లు వివరించారు. ఈ మేరకు శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన జిల్లా మహాసభలో నూతన కమటీని 13మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు భీమాసాహెబ్ చెప్పారు. జిల్లా ఉపాధ్యక్షులుగా సురేష్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, జిల్లా సహాయ కార్యదర్శిగా బోడ శ్రీనివాసనాయక్, లావుడ్య అనిల్‌నాయక్, జిల్లా కమిటీసభ్యులుగా భాస్కర్, రాజ్‌కుమార్, నరేష్, సంతోష్,తిరుపతి, శ్రీనివాస్, రాజునాయక్‌లను ఎన్నుకున్నట్లు చెప్పారు. రానున్న కాలంలో గిరిజన సమస్యలపై స్పందించి పోరాటలకు ఉద్యమించాలని భీమాసాహెబ్ పిలుపునిచ్చారు.

## ప్రపంచంలో శాంతిని బోధిస్తున్న క్రైస్తవ మతం



నూతనంగా ఎంపికైన నియోజకవర్గ స్థాయి పాస్టర్ల కమటీ

**హుస్నాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** సమాజంలో ప్రజలకు శాంతిని భోదించి సుఖసంతోషాలతో జీవనం సాగించమని క్రైస్తవమతం బోధిస్తుందని పాస్టర్ మోజెస్ వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాలులో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి పాస్టర్ల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హిందూ, ముస్లిం మతాల వ్యవహారశైలిలో మార్పు ఉన్నప్పటికీ క్రైస్తవ మతం మాత్రం శాంతిని బోధిస్తూ ఒకచెంపపై కొడితే రెండవ చెంపను చూపించే విధానాన్ని అనుసరస్తుందన్నారు. అనంతరం నూతన కమిటీని నియమాకం చేశారు. నూతన కమిటీ నియామకంలో జ నవీన్‌కుమార్‌తో పాటు మోజెస్ పాల్గొని నియామకం చేశారు. గౌరవ అధ్యక్షులుగా జి నవీన్‌కుమార్, అధ్యక్షులుగా కోహెడ మండలానికి చెందిన పాస్టర్ బండ ఇషాక్, ఉపాధ్యక్షులుగా పాస్టర్ సిహెచ్ ప్రేమ్‌కుమార్, జిల్లాల ప్రధాన కార్యదర్శులుగా పాస్టర్ సాల్మన్‌రాజు, హుస్నాబాద్ కోశాధికారిగా సైదాపూర్ మండలానికి చెందిన పాస్టర్ బి సుకుమార్, అక్కన్నపేట మండలానికి చెందిన పాస్టర్ డేవిడ్,పాస్టర్ ప్రభుదాస్‌లను ఎన్నుకున్నారు.

## బ్యాంక్ సేవలపై అవగాహన సదస్సు

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దత్తత గ్రామమైన అక్కన్నపేటమండలం కుందనవానిపల్లిలో ప్రజలకు పొదుపుకు సంబంధించి బా ్యంక్ అందించే సేవలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుందన్‌వానిపల్లికి చెందిన ఏలేటి రమ ప్రమావశాత్తు మరణించడంతో వారసులు ఏలేటి రాఘవరెడ్డికి ప్రమాదబీమా చెక్కును సర్పంచ్ అన్నాడి దినేష్‌రెడ్డి సమక్షంలో టిజిబి రీజినల్‌మేనేజర్ లక్ష్మణ్‌రావు హుస్నాబాద్ బ్రాంచ్‌కు చెందిన మేనేజర్ బాబావహాబ్‌లు అందచేశారు.ఈ సందర్భంగా అక్కన్నపేట మండలంలోని 19 మహిళా సంఘాల గ్రూపులకు ఫిబ్రవరి మాసంలో రెండు కోట్ల రూపాయలను అందచేయడం జరుగుతుందని వారు ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు బానోతు ప్రమీల, ఉపసర్పంచ్ నర్సింహులు,ఐకెపి సిఏలు శివచరణ్‌సింగ్, రాజు,గ్రామసంఘం అసిస్టెంట్ విజయ, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంరెడ్డి హయాంలోనే దుబ్బాక అభివృద్ధి

## కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

**రాయపోల్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :**

స్వర్గీయ మాజీ మంత్రి ముత్యంరెడ్డి హయాంలోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందిందని కాంగ్రెస్‌పార్టీ నియోజకర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాయపోల్ మండల పరిధిలోని ముంగాజిపల్లిలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఇక హామి నేరవేర్చలేదన్నారు. దుబ్బాకలో గత ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావు అభివృద్ధి చేయకుండా నియోజకవర్గ ప్రజలను గాలికి వదిలేసి తాను దుబ్బాకలో పెద్ద ఇళ్లు నిర్మించుకున్నారని మండిపడ్డారు. 8 ఎళ్లుగా కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎంపీగా గెలిచి దుబ్బాక నియోజకవర్గనికి ఎన్ని నిధులు తీసుకువచ్చాడో శ్వేత పత్రం విడుదల చేయాలనా అన్నారు. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలకు అధికంగా నిధులు మంజూరు చేస్తూ దుబ్బాకను మాత్రం గాలికి వదిలేసారని అన్నారు. ముత్యంరెడ్డి ముందు చూపుతోనే కూడవెల్లి వాగుపై చెక్ డ్యాంలను నిర్మించారని అన్నారు. బీఅర్‌ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో మద్యం ఏరులై పారిస్తూ, పేద ప్రజల ఆరోగ్యంతో చేలగాటం ఆడుతున్నారన్నారు. నిత్యావసర ధరలు భారీగా పెరగడంతో ప్రజలు అనేకఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్వరలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో తనని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస్, క్రిష్ణాగౌడ్, సుధాకర్, లాల్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు



ముంగాజిపల్లిలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి


చాల్కి పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థుల దృశ్యం

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** చాల్కి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. చిన్నారి విద్యార్థులు రంగు రంగు బట్టలు వేసుకుని, చిన్నారి బాలికలు పట్టు వస్త్రాలు ధరించి అందంగా ముస్తాబయి పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాలలో పండగ వాతావరణం కానవచ్చింది. డిఈఓగా యం తుకారాం, ఎంఇఓగా సంగమేశ్వర్, ప్రధానోపాధ్యాయులుగా నాగేష్, ఉపాధ్యాయులుగా జనార్ధన్, హన్మంత్, ఐశ్వర్య, భవాని, జశ్వీత, నాగమణి, సుమ, చరణ్య, ముస్కాన్, నాగేశ్వరిలు బాధ్యతలు నిర్వహించారు. తమ తోటి విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడంతో విద్యార్థులు సంబర పడ్డారు. స్వయం పాలన దినోత్సవాన్ని పురష్కరించుకుని బాధ్యతలు నిర్వహించి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి గంగా మోహన్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

**కుర్తివాడ పాఠశాలలో...**


కుర్తివాడ పాఠశాలలో స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**పాపన్నపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మండలంలోని కుర్తివాడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్‌గా సాక్షిత, అదనపు కలెక్టర్లుగా శ్రీలత, సాహితీ, డీఈఓగా నవీన్ రాజ్, ఎంఈఓగా మణిచరణ్ గౌడ్, ప్రధానోపాధ్యాయులుగా తేజస్విని, ఉపాధ్యాయులుగా లాజర్, మణికంఠ, పరమేశ్వర్, ఫణి కుమార్, మీనాక్షి, సవిత, అనిత, హరిప్రియ, వనజ, వైష్ణవిలు బాధ్యతలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చాటిన ఒక రోజు ఉపాధ్యాయులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజాగౌడ్, పాఠశాల చైర్మన్ పట్లోల చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మంజుల సంగమేశ్వర్, ఉపాధ్యాయులు శివలింగం, శ్యామ్, లోక్యా, శివకుమార్, నాగభూషణం, నరేందర్, మనోహర్, హన్నన్, భూలిబాయి, స్వప్న పాల్గొన్నారు.
ఫోటో రైటప్ హెచ్ 3: సమావేశంలో మాట్లాడుతున్న కురుమ సంఘం నాయకులు

## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

**కురుమ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి దాసుగారి కిష్టయ్య**


సమావేశంలో మాట్లాడుతున్న కురుమ సంఘం నాయకులు

**హత్నూర ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:**
సంగారెడ్డిలో ఈనెల 26న జరిగే, దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని సంగారెడ్డిజిల్లా కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యాదర్శి దాసుగారి కిష్టయ్య కోరారు. శుక్రవారం హత్నూరలో విలేకరలతో మాట్లాడుతూ జిల్లాలోని కురుమ సంఘం నాయకులు, సభ్యులు,యువకులు ఆధికసంఖ్యలో హజరై కార్యాక్రమాన్ని విజయవంతంచేయాలని ఆయన కోరారు.కార్యాక్రమానికి జిల్లా మంత్రి హరీష్‌రావు, జిల్లాలోని ఏడుగురు శాసనసభ్యులు,ఇద్దరు ఎంపిలు హజరవు తారని అన్నారు.కార్యాక్రమం విజయవంతం చేయడానికి కురుమ సంఘం మండలశాఖ అధ్యక్షులు,జిల్లాబాద్యులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో మండల కురుమ సంఘం నాయకులు బడంపేట మల్లేశం,రంగంపేట జనార్ధన్,శ్రీశైలం,కడాల రాజు,కడాల రాములు,కడాల నర్సింలు,అంజనేయులు, చందు,పి.నాగేష్. రంగంపేట హరిబాబు,కడాల మహేష్‌లు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు


ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన నాయకుల దృశ్యం

**జహీరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్దిని చేసి ఆయా పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తెలిపారు. మొగుడంపల్లి మండలంలోని విట్టునాయక్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మడ్ సుభాష్, ఆర్ సుభాష్, ఆర్ వినోద్, ఎం బలలు బిఆర్ఎస్‌లో చేరినట్లు ఎమ్మెల్యే వివరించారు. పార్టీలో చేరిన వారికి పార్టీ ఖండువాలు కప్పి స్వాగతించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

**మునిపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు మునిపల్లి మండలంలోని బుసారెడ్డిపల్లి గ్రామంలో రూ. 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ మంతూరి స్వప్నశశికుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్వప్నశశికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల కాలంలో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండడంతోపాటు పల్లెల్లో రోడ్లను చూస్తే అద్వానంగా ఉండేవని గుర్తు చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సహకారంతో గ్రామాన్ని మండలంలోని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దేంకు తనవంతు కృషి చేస్తానని సర్పంచ్ స్వప్నశశికుమార్ తెలిపారు.


సీసీ రోడ్డు వనులను ప్రారంబిస్తున్న సర్పంచ్ స్వప్నశశికుమార్

## సిఎం కేసిఆర్‌కు
# జన్మదిన శుభాకాంక్షలు


ఎంపి కార్యాలయంలో సిఎం జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఎంపి పాటిల్ దృశ్యం

**సదాశివపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
తెలంగాణ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ జన్మదినం సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ అధ్వర్యంలో సంగారెడ్డిలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రార్థన మందిరాల్లో పూజలతో మొదలుపెట్టి సంగారెడ్డిలోని ఆత్మకూర్ నాగేష్ క్యాంప్ కార్యాలయం వద్ద రక్తదన శిబిరాన్ని ఏర్పాటు చేసి దాదాపు 130మంది రక్తదానం చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి అందరు సంబరాలు జరుపుకున్నారు. క్యాంప్ కార్యాలయం వద్ద దాదాపు 500ల మందికి అన్నదానం నిర్వహించారు. కొండాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్, గోవర్ధన్‌రెడ్డి, పట్టణ నాయకులు కృష్ణ, తిరుపతిరెడ్డి, సదాశివపేట మండల నాయకులు విజయ భాస్కర్, అబ్దుల్ నబి, అహ్మద్, నర్సిములు, బక్కప్ప, అనిల్, దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

**కంకోల్‌లో...**

**మునిపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
మునిపల్లి మండలం పరిధిలోని కంకోల్ గ్రామంలో శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర జన్మదిన వేడుకలు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు మునిపల్లి ఎంపీపీ గౌడి గామా శైలజశివ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ జన్మదిన వేడుకల్లో బిఆర్ఎస్ మండల సీని యర్ నాయకులు శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు శివశంకర్, అల్లం నవాజ్‌రెడ్డి, ఎక్స్ జెడ్పిటీసీ శ్రీశైలం స్వామి, మైనార్టీ, నాయకులు కుత్బుద్దీన్, సర్పంచ్, పెద్ద చెల్మెడ ప్రభు కుమార్, మేళ్ల సంఘం సర్పంచ్ శ్రీనివాస్, కంకోల్ ఉప సర్పంచ్ వీరన్న, అం తారం సర్పంచ్ శంకర్, ముగ్ధంపల్లి సర్పంచ్ అశోక్, బోటిరెడ్డి పల్లి పాండు, కంకోల్‌శెట్టి, కంకోల్ మాజీ సర్పంచ్ రాములు, ముక్తంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జంషీద్, లింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అప్సర్, కంకోల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఖదీర్ పాల్గొన్నారు.

**గుమ్మడిదల మండల కేంద్రంలో ..**

**గుమ్మడిదల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా గుమ్మడిదల మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహుమ్మద్ హుస్సేన్, అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సిఎం కెసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపి కేక్‌ను ఒకరికొకరు పంచుకున్నారు. ముఖ్య అతిథిగా జెడ్పిటీసీ చిన్న పాపపాని కుమార్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, వీరభద్ర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సద్ది విజయభాస్కర్‌రెడ్డి, ఆలేటీ శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడిదల గ్రామంలోని ఆలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్‌రెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, నరసింహారెడ్డి, రాజశేఖర్, నాయకులు స్వామి, వేణు, కొండల్‌రెడ్డి, బాలకిషన్, నర్సింగ్, మొగులయ్య, మంద భాస్కర్‌రెడ్డి, మంగయ్య, సంజీవరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి ఆంజనేయులు, సుభివినోద్, చక్రపాణి, మహేష్, రమేష్, అప్ప బాలు, రవికాంత్‌రెడ్డి, గోపాల్, శ్రీనివాస్, మురళి, రామ్‌రెడ్డి, బిక్షపతి, శేఖర్, రాము, ఇసాక్, అయుబ్, అస్లం, కాంతారావు, రాజు, ప్రభాకర్, చందు, వెంకయ్య, అశోక్, పప్పీ, కిరణ్ ప్రకాష్, కావలి రాజు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో..**

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన అల్లాదుర్గంలో శుక్రవారం నాడు తెలంగాణ సిఎం కెసిఆర్ పుట్టినరోజున అల్లాదుర్గం ఎంపీపీ అనిల్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి ఒకరికొకరు పంచుకొని ఆనందోత్సవాలతో సంబురాలు నిర్వహించుకున్నారు. అపర భగీరథుడు, నిత్యం కృషివలుడు, తెలంగాణ పిత సిఎం కెసిఆర్ అని వారు కొనియాడారు. ఈ జన్మదిన వేడుకల్లో అల్లాదుర్గం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లెగడ్డ నర్సింలు, టెలికమ్ అడ్వాజైర్ డి కాశీనాథ్, బిఆర్ఎస్ నాయకులు సిఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరాం అధ్యక్షుడు అంజి యాదవ్, సర్పంచ్‌లు సోనిశివరాం రాథోడ్, రంజిత్, ఎం బేతయ్య, పవన్, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

**సదాశివపేటలో..**

**సదాశివపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
తెలంగాణ సాధకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ పుట్టిన రోజు సందర్భంగా సదాశివపేట మండల పార్టీ తరపున జన్మదిన కేక్ కట్ చేసి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, రైతు బంధు అధ్యక్షులు అట్లోళ్ళ అమరేందర్‌రెడ్డి, సొసైటి చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి అరిఫోద్దిన్, ఎంపిటిసిలు సునిత సుధాకర్, సంతోష్‌గౌడ్, లలిత, అహ్మద్, సర్పంచులు శేఖర్, కుమార్, మాణిక్యం, రాములు, దశరథ్, శివకుమార్, గోపాల్‌రెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, నగేష్, ఆంజనేయులు, మల్లేశం, చోటు మియా, అనిల్‌రెడ్డి, నబిసాబ్, పాండురంగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్‌లో..**

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని డప్పూర్‌లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్ ఆధ్వర్యంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, డప్పూర్ సర్పంచ్ రవికుమార్ నేతృత్వంలో బర్త్ డే కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గ్రామ ఉప సర్పంచ్ అశోక్, నాయకులు సంగారెడ్డి, మల్లన్న, హనుమంతు, మారుతి, జయప్ప పాల్గొన్నారు. మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది మొక్కలు నాటారు. ఆస్పత్రి వైద్యులు, సిబ్బందిపాల్గొన్నారు.

**బొమ్మారెడ్డి గూడెంలో..**

**చౌటకూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** బొమ్మారెడ్డి గూడెంలో శుక్రవారం సిఎం చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బర్డ్‌డే కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సీడీసీ చైర్మన్ జైపాల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు రవీందర్ నాయక్, సుభాష్‌నాయక్, రాజు, సంతోష్, బొమ్మరాజు, శ్రీనివాస్, నర్సింలు, అశోక్, బాబుల్, ప్రవీణ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

**కందిలో...**

**కంది, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** కందిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కంది సర్పంచ్ విమల వీరేశం, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, సిడిసి చైర్మన్ కాసాన బుచ్చిరెడ్డి, గ్రంథాలయ జిల్లా చైర్మన్ నరహరిరెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ క్రిష్ణ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ డి ప్రభాక ర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఖాజాఖాన్, నాయకులు మోహన్‌రెడ్డి, రామక్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

**పుల్కల్‌లో ..**

**పుల్కల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** పుల్కల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయభాస్కర్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ యాదగిరి రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మాచర్ల విజయ కుమార్, పుల్కల్ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్ చారి, గ్రామ కమిటి అధ్యక్షులు లోకేష్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌చారి, నాయకులు చిరంజీవి, మల్లారెడ్డి, రాజారాం, ఇస్మాయిల్, బాలు, యేసురత్నం పాల్గొన్నారు.

**హత్నూరలో..**

**హత్నూర ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:**
రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం హత్నూరలో మండల టిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రమైన హత్నూరలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో సిఎం.కెసిఆర్ చిత్రపటం ముందు కెక్‌ను కట్‌చేసి జన్మదినం వేడుకలు జరుపుకున్నారు. జడ్పీటిసి అంజేయులు,మండల టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, స్తానిక సర్పంచ్ వీరస్వామీగౌడ్,టిఆర్ఎస్ నాయకులు రాంచెంద్రారెడ్డి, నర్సింహ్మారెడ్డి,దుర్గారెడ్డి, పండుగ రవి,బుచ్చిరెడ్డి, శ్రీకాంత్‌రావు,సతీష్, ఆసీఫ్, కిషోర్, మహ్మద్ గౌస్,అజ్మత్‌అలీ, యాదగిరి,ఎం. శ్రీకాంత్, ఆకుల కిష్టయ్య, విఠల్‌రెడ్డి, సుధాకర్, నవీన్‌గౌడ్, అబ్దుల్లా తదితరులు పాల్గోన్నారు.


ముఖ్యమంత్రి జన్మదిన కేకును కట్ చేస్తున్న దృశ్యం

**అర్చకుల సంఘం ఆధ్వర్యంలో ..**

**సదాశివపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ పిలుపు మేరకు సదాశివపేట పట్టణంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో ధూపదీప నైవేద్య అర్చక సంఘం సంగారెడ్డి జిల్లా కోశాధికారి జంగం మహేష్‌స్వామి, జిల్లా జాయింట్ సెక్రటరి జంగం సంతోష్‌స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగభూషణంస్వామిల అధ్వర్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గోత్రనామాలతో విశేషంగా అభిషేక కార్యక్రమం నిర్వహించారు.

**ఎంపి కార్యాలయంలో ...**

**జహీరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను శుక్రవారం ఎంపి బిబి పాటిల్ తన కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి జరుపుకున్నారు. జన్మదిన కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాందేడ్ జిల్లా ఇంచార్జి కదం మాణిక్‌రావు, రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్, సీడీసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, పిఎసిఎస్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ తన్వీర్, నాయకులు నారాయణ, రాజేందర్‌రెడ్డి, డిడ్గి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

**పాపన్నపేటలో...**

**పాపన్నపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** పాపన్నపేటలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశం, సర్పంచులు గురుమూర్తిగౌడ్, నవీన్, ప్రవంతి శ్రీనివాస్, మార్కెట్ కమిటి డైరెక్టర్ కిష్టగౌడ్, సంతోష్‌గౌడ్, సాయిరెడ్డి, కపీనాథ్‌రావు, రంగంపేట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కేతకి ఆలయంలో..**

**ఝరాసంగం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని పురష్కరించుకుని ఆలయంలో సిఎం కేసిఆర్ నామద్యేంపై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు బిఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, గ్రామ సర్పంచన బొగ్గుల జగదీశ్వర్, మాజీ మండల అధ్యక్షులు సంగమేశ్వర్, బుదగమ్మ నరసింహులు పాటిల్, ఆలయ కమిటి సభ్యులు నాగన్న, సంగమేశ్వర్ ముదిరాజ్, లక్ష్మయ్య, మల్లికార్జున్‌లు తెలిపారు.


పోలీసు అధికారులతో నేరాలపై నమీక్షిస్తున్న ఎస్పి రమణకుమార్ దృశ్యం

## నేరాలపై ఎస్‌పి సమీక్ష సమావేశం

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** జిల్లాలోని ఆయా పోలీసు ఠాణ అధికారులతో నేరాలపై జిల్లా ఎస్‌పి యం రమణకుమార్ శుక్రవారం సమీక్షించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పెండింగ్ కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో నిర్వహించే పరిశోధన చేసే తీరుపై పోలీసు అధికారులకు వివరించారు. ప్రతి కేసును ప్రత్యేకంగా పరిశీలించాలన్నారు. రోడ్డు ప్రమాదాల కేసుల్లో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నేర నియంత్రణలో సిసి కెమెరాల ఉపయోగాల గురించి ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛందంగా వాటిని వారి వారి గ్రామాల్లో ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిసి కెమెరాలతో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు, వ్యాపారులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి ఉషావిశ్వనాథ్, సంగారెడ్డి, పటాన్‌చెరువు, జహీరాబాద్ డిఎస్‌పిలు రవీంద్రారెడ్డి, భీమ్‌రెడ్డి, రఘు, జిల్లా సిఐలో, ఎస్ఐలు డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

## జిల్లా జైలును పరిశీలించిన న్యాయమూర్తి


జిల్లా జైలను పరిశీలిస్తున్న న్యాయమూర్తి దృశ్యం

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు జిల్లా న్యాయాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి పిలుపు మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంత్‌రావు జిల్లా జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలులోని ఖైదీలను కలుసుకుని వారితో పలు విషయాలపై చర్చించారు. జైలు అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జైలు అధికారులు ఉన్నారు.

## జహీరాబాద్‌లో సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు

**జహీరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో సాగిన జన్మదిన వేడుకల్లో కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ మోహియోద్దిన్, యంజి రాములు, మహమ్మద్ తంజీం, ముత్యాల చందు, మురళీక్రిష్ణాగౌడ్, గుండప్ప, విజయ్‌కుమార్, మోతిరాం, నామ రవికిరణ్, జహంగీర్, మహమ్మద్ యూనిస్, రాములు నేత, అబ్దుల్లా, బండి మోహన్, మంజుల, మాణెమ్మ, రమాదేవి, ఆస్పత్రి సూపరిండెంట్ శేషుబాబు, నాయకులు డాక్టర్ చంద్రశేకర్, వైజనాథ్, ఇజ్రాయిల్ బాబి, అక్రమ్, సీరాజ్, వహీద్, మోయిన్, కల్లెం చంద్రయ్య, తేకుమట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు కంటి వెలుగు శిబిరం ఏర్పాటు : కలెక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :**
జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా కంటి వెలుగు క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ శుక్రారం నాడొక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25న సంగారెడ్డిలోని సెంట్ ఆంథోనిస్ డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జర్నలిస్టుల కోసం ప్రత్యేక శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫ్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు ఇట్టి కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కంటి వెలుగు శిబిరానికి తమ ఐడికార్డ్, ఆధార్ కార్డుతో వెళ్లి కంటి పరీక్షలు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సదవకాశాన్ని సంగారెడ్డి నియోజకవర్గ పాత్రికేయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా క్రికెట్ టోర్నమెంట్

**బిఆర్ఎస్ నాయకుడు కరుణాకర్ గౌడ్**


పోటాపోటాగా తలపడుతున్న జట్లు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలంలో శివరాత్రి జాగారం సందర్భంగా వివేకానంద హై స్కూల్లో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ నాయకుడు కరుణాకర్ గౌడ్ తెలిపారు. ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్ బిఆర్ఎస్ యువ నాయకుడు కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ 5వ వార్షికోత్సవ పోటీలు, వివేకానంద హైస్కూల్లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేసి, ఈ క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తామన్నారు. ఒక్కరోజు నైట్‌లో మ్యాచెస్ అన్ని అయిపోతాయని, ఉదయం 5 గంటల వరకు నిర్వహించడం జరుగు తుంది. కాబట్టి క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనేవారు. సాయంత్రం 6 గంటల వరకు స్కూల్ వద్దకు విచ్చేయలవలసిందిగా కోరుచున్నాము. ఈ యొక్క క్రికెట్ టోర్నమెం ట్‌కు ఆర్గనైజర్ కరుణాకర్ గౌడ్, నరేష్, రాజశేఖర్, రాకేష్, రవి, బీకరం దాస్, గోవింద్, అంజగన్ గౌడ్, సురేశ్, సాయి, హరీష్, ఆశు, జగదీష్, అరవింద్, కేతా న్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూళ్లలో అడ్మిషన్ల గడువు పెంపు

**వట్‌పల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండల పరిధిలోని పోతులబొగడ మోడల్ స్కూళ్లలో అడ్మిషన్ కొరకు గడువును పెంచినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మల్లిక శుక్రవారం నాడొక ప్రకటనలో తెలియజేశారు. 2023-24 సంవత్సరానికి గాను ఈ నెల 15 వరకు గడువు తేదీ ముగియనుండడంతో దానికి తిరిగి ఫిబ్రవరి 22 వరకు పొడిగించారని ఆమె తెలిపారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. అలాగే 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం విద్యార్థులు అప్లై చేసుకొవచ్చని ఆమె సూచించారు. మిగత వివరాలను మీసేవా కేంద్రాలలో అప్లై చేసుకోవాలని ప్రిన్సిపాల్ మల్లిక తెలిపారు.

**ఘనంగా నూతన గృహ ప్రవేశం**

**ఝరాసంగం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మండలంలోని ఏడాకుల పల్లిలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాస్ కొత్తగా నిర్మించుకున్న గృహంలో గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పిటిసిసి సభ్యులు వై నరోత్తం, నాయకులు శివకుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, సంగారెడ్డి, రామ్‌గౌడ్, అనంత్‌రామ్ గౌడ్, శ్రీకాంత్, ఈరప్ప, యస్ రాములు, చెంగల్ జైపాల్‌లు పాల్గొన్నారు.


జారత ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న కలెక్టర్ రాజర్షీషా దృశ్యం

## జాతర ఏర్పాట్లలో నిర్యక్షం చేస్తే చర్యలు తప్పవు

**-కలెక్టర్ అధికారులకు సూచనలు**

**పాపన్నపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆవరణలో నిర్వహించే జాతర ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లు దొర్లినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. కలెక్టర్ అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ రమేష్‌లతో కలిసి ఏడుపా యలకు చేరుకుని పనులపు పరిశీలించారు. రాజగోపురం నుంచి ఆలయం వరకు విద్యుత్ దీపాలు పోవడం పట్ల సంబంధిత డీఈపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ లోడ్ అవగం లేదని అధికారి కలెక్టర్ దృష్టికి తేగా ఇక ముందు అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు రావడం లేదని ఓ భక్తురాలు నేరుగా కలెక్టర్ దృష్టికి తేగా వెంటనే చర్యలు తీసుకోవాలని భక్తులకు తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులు పూర్తయితేనే ఇంటికి వెళ్లాలని సూచించారు.

## టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కిట్‌లు అందజేత



**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రాజేశ్వరి ఆదేశాల మేరకు ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే గృహం నందు ఎమ్మెల్యే జయప్రకాష్‌రెడ్డి టీబీ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకున్నారు. ఆయన వారికీ 6 నెలల పోషకహారం అందిస్తారని తెలిపారు. జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, ఎమ్మెల్యే సతీమణి నిర్మలజయప్రకాష్‌రెడ్డి చేతుల మీదుగా టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కిట్‌లను అందించినట్లు అరుణ తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధిపట్ల భయపడాల్సిన అవసరం లేదు, సకాలంలో ముందులు వాడడం వల్ల క్షయ వ్యాది తగ్గిపోతుందని, పోషకాహారం ద్వారా కూడా టీబి తొందరగా నయం అవుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ రెండు వారాల పాటు దగ్గుతో భాదపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించు కోవాలన్నారు. దేశ వ్యాప్తంగా క్షయవ్యాధిని 2025 నాటికి పూర్తిగా నిర్మించాలన్నారు. ఈ కార్యమ్రంలో విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తుల దత్తతకు జిల్లాలో దాతలు ముందుకు రావాలని కోరారు. ఇతర దాతలు ఎవరైనా కనీసం ఒక్క టీబీ వ్యాధి గ్రస్తుని దత్తత తీసుకోవాలని సూచించారు. జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.